RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, జూలై 2, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 70 | పేజీలు: 8 | వెల : రూ.1



**భారత్‌కు వెళ్లే ఫోన్ తీసుకెళ్తా.. చైనాకు మాత్రం తీసుకెళ్లను: యూఎస్ సెనేటర్**

# ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలి



## రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ : రాష్ట్ర బడ్జెట్ కు అనుగుణంగా లక్ష్యాలను సాధించడానికి ఆదాయ సమీకరణపై కచ్చితంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లీకేజీలను అరికట్టి ఆదాయ సమీకరణకు సంబంధించి చేజిం గ్ సెల్ను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై ముఖ్యమంత్రిరు ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన ఉన్నతస్థాయి సమా వేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మం త్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సలహాదారు కె రామకృష్ణారావు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాయ పెంపు విషయంలో ముఖ్యమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలిచ్చారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్తో పాటు ఇతర శాఖలకు సంబంధించి లీకేజీలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ఆదాయ సమీకరణలో చేజింగ్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందేనని అధికారులకు స్పష్టం చేశారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా శాఖలవారిగా బడ్జెట్ను తయారు చేసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానంగా భూసేకరణను మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించే బడ్జెట్ ఊహాజనితం కాదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని, వాస్తవికత ఆధారంగానే బడ్జెట్ రూపకల్పన జరగాలని స్పష్టం చేశారు. ఆయా శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.



## రాష్ట్రంలో ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం

### సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలు, రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభం, అభివృద్ధి అంశాలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వయంగా సమయం, స్థలం నిర్ణయిస్తే చర్చకు హాజరవుతానని కేటీఆర్ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరూపించడంలో తాను విఫలమైతే రాజకీయాలకు రాజీనామా చేసి తప్పుకుంటానని స్పష్టం చేశారు.

**తెలంగాణపై సీఎం వ్యాఖ్యలు బాధాకరం**

రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిన రాష్ట్రంగా, ఎయిడ్స్ రోగిగా, క్యాన్సర్ పేషెంట్‌గా చిత్రీకరిస్తూ మాట్లాడటం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రం గురించి ఇంత అవమానకరంగా

- మిగతా 2వ పేజీలో



## భారత్ లో విలీనం కోరుతూ పీఓకేలో ప్రజా ఉద్యమం

శ్రీనగర్, జూలై 1, వాయిస్ టుడే : పాక్ ఆక్రమిత జమ్మూ అండ్ కశ్మీర్ , గిల్గిత్-బాల్టిస్తాన్‌లలో పాకిస్తాన్ ప్రభుత్వ అణచివేత, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా స్థానిక ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమిస్తున్నారు. "మాకు పాకిస్తాన్ వద్దు.. చట్టబద్ధమైన భారతదేశంలోనే కలిసిపోతాం" అనే నినాదాలు క్షేత్రస్థాయిలో బలంగా వినబడుతున్నాయి. ఒకవేళ అక్కడి ప్రజలు పూర్తిస్థాయిలో తిరుగుబాటు చేసి భారత్‌లో కలుస్తామని అధికారికంగా కోరితే.. భారత ప్రభుత్వం వారిని నేరుగా కలుపుకోగలదా? దీనికి అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమి నిబంధనలు అంగీకరిస్తాయా? అంతర్జాతీయ చట్టాల పరంగా చూస్తే.. 1947 అక్టోబర్ 26న జమ్మూ కశ్మీర్ పాలకుడు మహారాజా హరిసింగ్ భారతదేశంతో కుదుర్చుకున్న విలీన ఒప్పందం పై సంతకం చేశారు. బ్రిటీష్ ఇండియా చట్టాల ప్రకారం ఈ ఒప్పందం 100% చట్టబద్ధమైనది. దీని ప్రకారం యావత్ జమ్మూ కశ్మీర్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది. కాబట్టి,

- మిగతా 2వ పేజీలో

# ప్రధాని మోడీజీ స్ఫూర్తితో స్వర్ణాంధ్ర -2047 దిశగా చంద్రబాబు అడుగులు

ఇన్నోవేషన్, మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ గమ్యస్థానంగా ఏపీ!

లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తి రాష్ట్రపతి ముర్ము జీవితం

సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు

ఉద్యోగార్థులుగా కాదు... ఉద్యోగాల సృష్టికర్తలుగా యువత ఎదగాలి

అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ తొలి కాన్వకేషన్ లో మంత్రి లోకేష్

అనంతపురం: ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశ జాతీయ విద్యా విధానం (చీజ్రూ), డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ 2047 దార్శనికత ద్వారా విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను (ఖఅశీఒశ్రీవసస్త్రవ ఝంవస వఒశీఅశీ-ఎఎ) నిర్మిస్తున్నారు. ఈ స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర - 2047' దిశగా అడుగులు వేస్తున్నారు. తద్వారా విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించగల, భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...

- మిగతా 2వ పేజీలో





## అమరావతి వర్సెస్ మావిగన్

### బాబుది 'రెడ్ బుక్' అరాచక రాజ్యాంగం: వైఎస్ జగన్

విజయవాడ, జూలై 1(వాయిస్ టుడే) : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో సరికొత్త అజెండాను ప్రకటించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన ఏపీ రాజధానిగా చంద్రబాబు ప్రతిపాదిస్తున్న అమరావతిని మరోసారి తిరస్కరించారు. తాము తెచ్చి మావిగన్ కారిడార్ అభివృద్ధి ప్రతిపాదనకే తమ పార్టీ సంపూర్ణంగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సమరం ప్రధానంగా మావిగన్ వర్సెస్ అమరావతి మధ్యే ఉంటుందని, ఈ రెండు రాజధాని నమూనాలలో ప్రజల మద్దతు దేనికి ఉందో వచ్చే ఎన్నికల్లోనే తేలిపోతుందని జగన్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల మేనిఫెస్టోలో కూడా ఈ మావిగన్ కారిడార్ ప్రతిపాదనను అధికారికంగా చేరుస్తామని ఆయన వెల్లడించారు. 'జగన్ అమరావతికి వ్యతిరేకం' అంటూ కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. తాను అమరావతి ప్రాంతానికి గానీ, అక్కడి రైతులకు గానీ వ్యతిరేకం కాదని క్లారిటీ ఇచ్చారు. అమరావతి పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు సాగిస్తున్న వేల కోట్ల రూపాయల రియల్ ఎస్టేట్ స్కామ్‌లను, అవినీతిని మాత్రమే తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. శూన్యం నుండి అమరావతిని నిర్మించడానికి లక్షల కోట్లు ఖర్చు చేయడం రాష్ట్ర భవిష్యత్తును భ్రమల్లో నెట్టడమేనని విమర్శించారు. దానికి బదులుగా.. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్, పోర్టు, జాతీయ రహదారుల వంటి మౌలిక సదుపాయాలు ఉన్న 110 కిలోమీటర్ల 'మావిగన్' ప్రాంతాన్ని

- మిగతా 2వ పేజీలో



**బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ**



**ఓఆర్ఆర్ వద్ద పోలీసుల కాల్పులు**

# మేడిగడ్డ నీటిని తరలించకపోవడం దుర్మార్గం: హరీశ్‌రావు

### కేసులకు భయపడేది లేదు : గంగుల కమలాకర్

కరీంనగర్ : కరీంనగర్ బారసా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. జిల్లా కేంద్రంలోని కొండా సత్యలక్ష్మి వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు గుర్తుచేశారు తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషించింది. కేసీఆర్ ఎంపీ కీ రెండుసార్లు రాజీనామా చేసి గెలుపొందిన గడ్డ ఇది..అటువంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, రేవంత్ ప్రభుత్వం బురద రాజకీయాల కోసం నీటిని నిలిపివేసిందన్నారు. కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇచ్చారు ఇప్పుడు ఆ నీటి కష్టాలను చూస్తున్నాం అన్నారు. రైతులకు ఏమీ చేయని మీరు, కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం సరికాదు అని రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ తన ప్రసంగంలో కార్యకర్తలకు భరోసా కల్పించారు. నన్ను నాలుగుసార్లు గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. పట్టపగలు నా క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ

- మిగతా 2వ పేజీలో



# ఓఆర్ఆర్ వద్ద పోలీసుల కాల్పులు

హైదరాబాద్, జూలై 1 : హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మంగళవారం కాల్పులు కలకలం రేపాయి. నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు పలు ఇతర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న ఒక నిందితుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు నల్గొండ సీసీఎస్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల బృందం అతడిని పట్టుకునేందుకు మంగళవారం హైదరాబాద్‌కు చేరుకుంది. ఆదిభట్ల పరిసరాల్లోని హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో నిందితుడు వారిపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలోనే పోలీసులు ఆత్మరక్షణ కోసం అతడిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ కాల్పుల్లో గాయపడిన నిందితుడిని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భూక్యా శ్రీకాంత్‌గా పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని చికిత్స నిమిత్తం వనస్థలిపురంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో నిందితుడిపై నాలుగేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను హత్య చేసిన కేసులో ఇతడు ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు సమాచారం. పదికి పైగా దొంగతనాల కేసులు ఉన్నట్లు తేలింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



**పోలీసుల పై కత్తితో దాడికి యత్నం.. ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు**

సోమవారం రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో శ్రీకాంత్ ~~ా 39 ఎడీ 6640 నంబర్ గల డీసీఎం ఐషర్ వాహనంలో ఇబ్రహీంపట్నం నుంచి బొంగులూరు వైపు ఫస్ట్ సర్వీస్ రింగ్ రోడ్ మీదుగా వెళ్తున్నాడు. వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సీసీఎస్ నల్గొండ పోలీసులు అనుమానంతో వాహనాన్ని ఆపి చెక్ చేయబోతే.. నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో పోలీసులపై దాడికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపగా, రెండు బుల్లెట్లు నిందితుడి కాళ్లకు తగిలాయని పోలీసులు తెలిపారు. గాయపడిన శ్రీకాంత్ ను వెంటనే 108 అంబులెన్స్‌లో వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అతడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అనంతరం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి చేరుకున్న నల్గొండ సీసీఎస్ పోలీసులు నిందితుడిని నల్గొండకు తరలించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించాక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిపై గతంలో ఉన్న ఆస్తి నేరాల కేసుల వివరాలు సేకరిస్తున్నారు.

# భారత్‌కు వెళ్తే ఫోన్ తీసుకెళ్తా.. చైనాకు మాత్రం తీసుకెళ్లను: యూఎస్ సెనేటర్

**భారత్‌కు వెళ్లేటప్పుడు తన ఫోన్‌ను వెంట తీసుకెళ్తానన్న అమెరికా సెనేటర్**

**చైనా పర్యటనకు వెళ్తే మాత్రం ఫోన్‌ను వాషింగ్టన్‌లోనే వదిలేస్తానని వెల్లడి**

**భారత్ అత్యంత నమ్మకమైన మిత్రదేశం అనడానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్య**

అమెరికాకు భారత్ అత్యంత విశ్వసనీయ మిత్రదేశమని, కీలక వ్యూహాత్మక భాగస్వామి అని రిపబ్లికన్ సెనేటర్ స్టీవ్ డైన్స్ పేర్కొన్నారు. చైనాతో పోలిస్తే భారత్‌పై తమకు ఎంతటి నమ్మకం ఉందో వివరించేందుకు ఆయన తన వ్యక్తిగత ఫోన్‌ను ఉదాహరణగా చూపారు. తాను భారత్ పర్యటనకు వెళ్లేటప్పుడు వ్యక్తిగత ఫోన్‌ను వెంట తీసుకెళ్తానని, అదే చైనా పర్యటనకు వెళ్తే మాత్రం భద్రతా కారణాల దృష్ట్యా దానిని వాషింగ్టన్‌లోనే వదిలి వెళ్తానని ఆయన వెల్లడించారు. యూఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ,



"నేను చైనాకు వెళ్లేటప్పుడు నా ఫోన్ బీజింగ్‌కు తీసుకువెళ్లను. అది వాషింగ్టన్ డీసీలోని నా డెస్క్‌పైనే ఉంటుంది. కానీ నేను ఢిల్లీకి గానీ, భారత్‌లోని మరే ఇతర ప్రాంతానికి గానీ వెళ్లేటప్పుడు నా ఫోన్ ఎప్పుడూ నాతోనే ఉంటుంది. భారత్ అత్యంత విశ్వసనీయమైన మిత్ర దేశం అనడానికి ఇదే నిదర్శనం" అని స్పష్టం చేశారు. చైనాతో కొన సాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా వ్యూహాత్మక ఆలోచనా సరళికి సెనేటర్ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. బీజింగ్‌తో సంబంధాలు ముఖ్యమైనవే అయినప్పటికీ, భారత్‌తో పటిష్టమైన బంధం అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యంత కీలక భాగస్వామిగా భారత్ పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

## మేడిగడ్డ నీటిని తరలించక పోవడం దుర్మార్గం: హరీశ్‌రావు



ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన మా పై క్రిమినల్ కేసులు నమోదు చేసారని ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్ తుల ఉమ, పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్ తదితర ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై
## తెలంగాణ హైకోర్టులో విచారణ

హైదరాబాద్, జూలై 1, వాయిస్ టుడే : పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. తనపై నమోదు చేసిన కేసు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, ఎలాంటి తప్పు చేయలేదని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని భగీరథ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే ముందు బాధితురాలి వాదన కూడా వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని బాధితురాలికి నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది. మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో బండి భగీరథ్‌పై మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. అనంతరం పరారైన అతణ్ని మే 16న పోలీసులు అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఇంజినీరింగ్ పరీక్షలు రాసేందుకు వీలుగా ఈ నెల 20 నుంచి 24 వరకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. గడువు ముగియడంతో గత వారం మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రస్తుతం రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఎల్లుండి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# అమరావతి వర్సెస్ మావిగన్

రాజధాని కారిడార్‌గా మార్చడమే అత్యంత ఆచరణాత్మకమైన పరిష్కారమని, అవినీతి లేని రాజధాని కావాలనేదే తన ఆకాంక్ష అని జగన్ వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం 'SIR' పేరుతో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లను వ్యవస్థాగతంగా తొలగించే పెద్ద కుట్ర చేస్తోందన్నారు. ఓట్లను తొలగిస్తే భవిష్యత్తులో ప్రజలకు సంక్షేమ పథకాలు ఎలా వస్తాయి? అసలు ఓట్లు తీసేసి చివరికి ఈ రాష్ట్రంలో పౌరులకు సిటిజన్‌షిప్ కూడా లేకుండా చేస్తారా?" అని జగన్ నిలదీశారు. క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇవ్వకుండానే, ఇచ్చినట్లు రాయాలంటూ చంద్రబాబు అధికారులను ఆదేశిస్తున్నారని, ప్రతి పోలింగ్ బూత్‌లో 40 నుండి 50 వైసీపీ ఓట్లను తొలగించాలని చూస్తున్నారని, దీనిపై తమ క్యాడర్ గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ఆర్థిక, వ్యవసాయ పరిస్థితులపై జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో ఏ పంటకూ కనీస గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. అసెంబ్లీలో మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ధరల స్థిరీకరణ నిధికి అరకొర నిధులే కేటాయించారని ఎద్దేవా చేశారు. "రైతులు పంట పండిస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న గ్యారంటీ కూడా లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో పొగాకు రైతులు రోడ్డెక్కుతున్నారు, ఆక్వా రైతులు మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మా హయాంలో తెచ్చిన 'అప్సడా' చట్టాన్ని పక్కనబెట్టి ఫీడ్ సిండికేట్లకు బాబు కొమ్ముకాస్తున్నారు" అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారుతమ ఐదేళ్ల హయాంలో రాష్ట్రంలో నిరంతరం విద్యా, వైద్యం, ఆర్బీకేలు , పేదల సంక్షేమం గురించి చర్చ జరిగేదని.. కానీ చంద్రబాబు సీఎంగా వచ్చాక రాష్ట్రంలో కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం , కస్టోడియల్ డెత్స్ మీదనే చర్చ జరుగుతోందని జగన్ దుయ్యబట్టారు. విజయవాడ పరిధిలో జరిగిన సాయికృష్ణ, క్రాంతికుమార్ మరణాల కేసుల్లో నిజాలను కప్పిపుచ్చడానికి కృష్ణలంక పీఎస్ సీసీటీవీ ఫుటేజీలను డిలీట్ చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా పూర్తిగా పక్కకుపోయి, 'రూల్ ఆఫ్ ఫియర్' రాజ్యమేలుతోందని, సాధారణ ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయని జగన్ ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న టాపిక్ డైవర్షన్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. వీకెండ్ వచ్చింది అంటే చాలా ఎక్కడ టూర్ ప్లాన్ చేద్దామనే ఆలోచన చాలా మందిలో ఉంటుంది. ఇందులో ఎక్కువ మంది బీచ్‌ను ప్రిఫర్ చేస్తారు. అందుకే టూర్ ప్లాన్ వచ్చింది అంటే చాలా మొదట గుర్తుకు వచ్చేది గోవానే. అలాంటి పరిస్థితి లేకుండా మన దగ్గర కూడా అలాంటి ఫెసిలిటీస్‌తో బీచ్‌వ్యూ ఎంజాయ్ చేస్తూ చిల్ అవ్వొచ్చని ప్రభుత్వం చెబుతోంది. అందుకే తీరంలో బీచ్ షాక్స్ పేరుతో సరికొత్త టూరిజం డెస్టినేషన్ ఏర్పాటు చేస్తున్నారు. టూరిజం పాలసీని తీసుకొస్తూ ఏపీ బీచ్‌లలో తాత్కాలిక షాక్స్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై పొలిటికల్ సర్కిల్స్‌లో మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి. వైజాగ్ సంస్కృతి నాశనం చేస్తున్నారని జగన్ లాంటి వారంతా దుమ్మెత్తి పోస్తున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే బీచ్ షాక్స్ అంటే సముద్ర తీరంలో పర్యాటకుల కోసం తాత్కాలికంగా నిర్మించే ఎకో ఫ్రెండ్లీ రెస్టారెంట్లు, కేఫ్‌లు. ఇవి సిమెంట్, ఇటుకలతో కాకుండా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనలకు లోబడి వెదురు, కలప, తాటి ఆకులు, కాన్వాస్ క్లాత్‌లతో డిజైన్ చేస్తారు. గోవా, కేరళ వంటి అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాల్లో ఈ షాక్స్ అత్యంత ప్రజాదరణ పొందాయి. పర్యాటకులు ఇసుక తిన్నెలపై ఏర్పాటు చేసే సన్‌బెడ్స్, గొడుగుల కింద రిలాక్స్ అవుతూ, సముద్రపు గాలిని ఆస్వాదిస్తూ స్థానిక ఆహారాన్ని ఎంజాయ్ చేయడానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తాయి. పర్యాటక రంగంలో రెవెన్యూ జనరేట్ చేయడానికి, విదేశీ టూరిస్టులను ఆకర్షించడానికి ఇవి ఒక పవర్‌ఫుల్ టూల్‌గా ఉపయోగపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీసెంట్‌గా అధికారికంగా గెజిట్ విడుదల చేస్తూ జీవో నెంబ్ 362 ద్వారా కొన్ని రూల్స్ పెట్టింది. దీని ప్రకారం టూరిజం ప్రమోషన్ కోసం ప్రాథమికంగా మూడేళ్ల కాలానికి లైసెన్సు మంజూరు చేస్తారు. మొదటి విడతలో భాగంగా కేవలం బాపట్లలోని సూర్యలంక బీచ్, విశాఖ బీచ్‌లలో మాత్రమే వీటిని ప్రయోగాత్మకంగా అనుమతి ఇస్తారు. ప్రతి షాక్ సుమారు వెయ్యి నుంచి 1500 వందల చదరపు అడుగుల వైశ్యాల్యంలో, సరైన కిచెన్, ఫెన్సింగ్, శానిటేన్ సౌకర్యాలతో ఉండాలి. ఈ షాక్స్‌లో కేవలం తక్కువ ఆల్కాహాలిక్ బెవరేజెస్ అంటే బీర్ వైన్, రెడీ టు డ్రింక్ పానీయాలు మాత్రమే సర్వ్ చేయడానికి అనుమతి ఉంటుంది. ఎలాంటి హార్డ్ లిక్కర్ విక్రయించడానికి లేదు. మద్యపాన సేవలు ఉదయం పది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే ఆహార సేవలు రాత్రివేళల్లో కూడా కొనసాగించవచ్చు. మూడు సంవత్సరాల కోసం ప్రాథమిక అప్లికేషన్ ఫీజు రెండు లక్షల రూపాయలు, సైలెన్స్ కోసం పదివేల రూపాయలు చెల్లించాలి. మొదటి సంవత్సరానికి వార్షిక రిటైల్ ఎక్సైజ్ టాక్స్ ఏడు లక్షల 50 వేల రూపాయలు ఉంటుంది. దీన్ని ఏటా పది శాతం పెంచుతుంటారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో మండిపడుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శల దాడి చేశారు. టూరిజం నెపంతో ఆంధ్రప్రదేశ్‌ను క్రమంగా లిక్కర్ హబ్‌గా మారుస్తున్నారని, పవిత్రమైన విశాఖను మందుబాబులు అడ్డాగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సముద్ర తీరాల్లో బహిరంగంగా మద్యం విక్రయాలు జరపడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు వస్తాయని, వైజాగ్ బీచ్ రోడ్డుకు వచ్చే ఫ్యామిలీస్, మహిళల భద్రత గాలిలో కలుస్తుందని ఆరోపించారు. 2016లో అప్పటి టీడీపీ ప్రభుత్వం వైజాగ్‌లో బీచ్ లవ్ ఫెస్టివల్ పెట్టాలని చూస్తే మహిళా సంఘాలు అడ్డుకున్న విషయాన్ని వైసీపీ గుర్తు చేస్తుంది. "బీచ్‌షాక్స్ పేరుతో తీరంలో మద్యం అమ్మితే కుటుంబంతో మొత్తం కలిసి బీచ్‌కు ఎలా వెళ్తారు. దీని వల్ల బహిరంగ ప్రదేశాలు విశ్రాంతి కోసం వెళ్లే ఫ్యామిలీలు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. " అని జగన్ విమర్శించారు. వైజాగ్ ఒక అంతర్జాతీయ ఐటీ పర్యాటక నగరంగా ఎదుగుతోందని ఇక్కడికి వచ్చే టూరిస్టులకు కనీస వినోద సౌకర్యాలు లేకపోవడం వల్ల రాష్ట్ర రెవెన్యూ గోవా, కేరళ వంటి పొరుగు రాష్ట్రాలకు తరలిపోతుందని నేతలు అంటున్నారు. బీచ్ షాక్స్ చుట్టూ లాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు సీసీటీవీ సర్వైలెన్స్, స్పెషల్ పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్టు హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. పర్యావరణవేత్తల ఆందోళన పరిగణలోకి తీసుకొని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడంతోపాటు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ పద్ధతులను అమలు చేయాలని యాజమానులకు ఆదేశాలు జారీ చేశారు. ఏడాది తర్వాత ఈ పైలట్ ప్రాజెక్టు ఫలితాలను సమీక్షించిన తర్వాతే మిగిలిన జిల్లాలకు విస్తరిస్తామని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

## రాష్ట్రంలో
## ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం

మాట్లాడే ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరని విమర్శించారు. ఢిల్లీకి వెళ్లడం వల్ల గౌరవం లేదని చెప్పే ముఖ్యమంత్రి, గత 30 నెలల్లో 72 సార్లు ఎందుకు ఢిల్లీకి వెళ్లారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇకపై ఢిల్లీకి వెళ్లకుండా తెలంగాణలోనే ఉండి పరిపాలన చేయాలని సూచించారు.

**తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రం కాదు**

తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిన రాష్ట్రం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయం, సాగునీరు, రైతుల ఆదాయం, అభివృద్ధి రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం లేకపోయినా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని పేర్కొన్నారు.

**అప్పులపై తప్పుడు ప్రచారం**

రాష్ట్ర అప్పుల విషయంలో ముఖ్యమంత్రి తప్పుడు లెక్కలు చెబుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం తెలంగాణ అప్పులు రూ.2.70 లక్షల కోట్ల మేర మాత్రమే ఉన్నాయని, కానీ ముఖ్యమంత్రి మాత్రం రూ.6 లక్షల కోట్లు, రూ.7 లక్షల కోట్లు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలహీనంగా చూపించే ప్రయత్నం జరుగుతోందని, ఇది తెలంగాణ ప్రతిష్ఠకు నష్టం కలిగిస్తోందని అన్నారు.

**రైతులకు రూ.1.13 లక్షల కోట్ల నష్టం**

రైతు బంధు, సంపూర్ణ రుణమాఫీ, కౌలు రైతులకు ఆర్థిక సహాయం వంటి హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి రూ.1.13 లక్షల కోట్ల మేర నష్టం కలిగించిందని కేటీఆర్ ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం అన్నీ బాగున్నాయని ప్రచారం చేస్తోందని విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటే దానికి కారణం ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి, దోపిడీ పాలననే తప్ప తెలంగాణ ప్రజలు కాదని కేటీఆర్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి తన సవాల్‌ను స్వీకరించి తెలంగాణ అభివృద్ధి, రైతాంగం, ఆర్థిక పరిస్థితిపై బహిరంగ చర్చకు రావాలని కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు.

## భారత్ లో విలీనం కోరుతూ పీఓకేలో ప్రజా ఉద్యమం

పాకిస్తాన్ ఆధీనంలో ఉన్న ప్రాంతం అంతర్జాతీయ చట్టాల ప్రకారం అక్రమ ఆక్రమణ కిందకే వస్తుంది. భారత రాజ్యాంగం ప్రకారం కూడా ్రాశీజీఖ భారతదేశంలో అంతర్భాగమే. ఆ ప్రాంతం కోసం ప్రత్యేకంగా 24 అసెంబ్లీ స్థానాలను ఖాళీగా ఉంచడం, 1994లో పార్లమెంట్ ఏకగ్రీవంగా ్రాశీజీఖని తిరిగి స్వాధీనం చేసుకోవడమే ఏకైక ఎజెండా అని తీర్మానించడం దీనికి బలమైన సాక్ష్యాలు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 47 ప్రకారం.. కశ్మీర్ సరిహద్దుల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి. అయితే, దీనికి మొదటి నిబంధన ఏంటంటే.. పాకిస్తాన్ కశ్మీర్ భూభాగం నుండి తన సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవాలి. కానీ, పాక్ గత ఏడు దశాబ్దాలుగా ఆ పని చేయలేదు సరికదా, అక్కడ జనాభా సమతుల్యతను దెబ్బతీస్తూ పాకిస్తానీయులను తెచ్చి స్థిరపరిచింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఒక దేశంలో అంతర్గతంగా అణచివేతకు గురవుతున్న ప్రజలు స్వయం నిర్ణయాధికారం కింద వేరే దేశంలో విలీనం కోరవచ్చు. గతంలో బంగ్లాదేశ్, క్రిమియా ఉదంతాల తరహాలో . కాబట్టి ్రాశీజీఖ ప్రజలు స్వచ్ఛందంగా తిరుగుబాటు చేస్తే, వారికి మద్దతుగా నిలిచే నైతిక, చట్టపరమైన హక్కు భారత్‌కు ఉంటుంది. ్రాశీజీఖ లోని అందరు పౌరుల ఆలోచనలు ఒకేలా లేవు. అక్కడ మూడు రకాల వాదనలు ఉన్నాయి. మొదటి వర్గం.. పాక్ నరకం కంటే భారత్ వైపు ఉన్న జమ్మూ కశ్మీర్ సాధిస్తున్న అద్భుతమైన ఆర్థిక ప్రగతిని, శాంతిభద్రతలను చూసి భారత్‌లో విలీనమవ్వాలని గట్టిగా కోరుకుంటున్నారు. రెండవ వర్గం.. పాకిస్తాన్, భారత్ రెండింటికీ దూరంగా స్వతంత్ర కశ్మీర్ కావాలని ఆశిస్తున్నారు. మూడవ వర్గం.. ఇస్లామాబాద్ ప్రభుత్వం పెంచి పోషించిన తీవ్రవాద సానుభూతిపరులు. అయితే, ప్రస్తుతం పాక్‌లో ఉన్న ఆర్థిక దారిద్ర్యం, గోధుమ పిండి కోసం కొట్టుకునే పరిస్థితుల వల్ల.. స్వతంత్రంగా బతకడం సాధ్యం కాదని గ్రహించిన మెజారిటీ ప్రజలు , మేధావులు, భారత్ వైపు మొగ్గు చూపడమే సురక్షితమైన మార్గమని భావిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రస్తుతానికి సైనిక చర్య ద్వారా ్రాశీజీఖని ఆక్రమించుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. రక్షణ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. మోదీ ప్రభుత్వం సా ఫ్ట్ పవర్ ఁ దౌత్య వ్యూహం అమలు చేస్తోంది. పాకిస్తాన్ ఆర్థికంగా పూర్తిగా పతనమై, బలూచిస్తాన్, కేపికే ప్రాంతాల్లో అంతర్గత యుద్ధాలతో ముక్కలయ్యే స్థితికి చేరుకుంది. ఇలాంటి తరుణంలో గిల్గిత్, ముజఫరాబాద్ ప్రజల తిరుగుబాటు తీవ్రరూపం దాల్చి, వారు సరిహద్దులు దాటి భారత్ వైపు రావడం ప్రారంభిస్తే.. మానవతా దృక్పథంతో భారత్ ఆ భూభాగాన్ని తన ఆధీనంలోకి తీసుకునే వ్యూహాన్ని అమలు చేస్తోంది. అంతర్జాతీయంగా చైనా అడ్డుపడే అవకాశం ఉన్నప్పటికీ, లీగల్ అథారిటీ భారత్ వైపే ఉండటం వల్ల ప్రపంచ దేశాలను ఒప్పించడం న్యూఢిల్లీకి పెద్ద కష్టమేమీ కాదు.

## ప్రధాని మోడీజీ స్ఫూర్తితో
## స్వర్ణాంధ్ర -2047 దిశగా చంద్రబాబు అడుగులు

ఈరోజు యువ పట్టభద్రులతో నిండిన ఈ సభను చూస్తున్నప్పుడు... నాకు కేవలం పట్టాలు స్వీకరిస్తున్న విద్యార్థులు మాత్రమే కనిపించడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్న ఒక తరం కనిపిస్తోంది. ప్రతి తరానికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భవిష్యత్తును నిర్మించే అవకాశం ఈ తరానికి లభించింది. ఇది మీ సమయం, ఇది మీకు లభించిన గొప్ప అవకాశం. మీ నేపథ్యం మీ భవిష్యత్తును నిర్ణయించేలా ఎప్పుడూ అనుమతించకండి. మీ కలలు, మీ కఠోర శ్రమ, మీ వ్యక్తిత్వం... ఇవే మీరు ఎవరన్నదానిని నిర్వచించేలా చూసుకోండని అన్నారు.

**ముర్ము జీవితం... స్ఫూర్తిదాయకం**

ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో కలిసి ఇక్కడ కూర్చునే భాగ్యం మనకు దక్కింది. ఆమె జీవితం కేవలం తరగతి గదిలో నేర్వలేని ఒక పాఠం. ఆమె ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించారు. చాలా మందిలాగే కుంగదీసే వ్యక్తిగత విషాదాలను ఆమె ఎదుర్కొన్నారు. అయినా ఆమె ఎన్నడూ విశ్వాసం కోల్పోలేదు... సేవ చేయడం ఆపలేదు... ముందుకు సాగడం ఆపలేదు. ఒక ఉపాధ్యాయురాలిగా... ఒక శాసనసభ్యురాలిగా... ఒక గవర్నర్గా... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి యువ విద్యార్థికి ఒక సత్యాన్ని చెబుతుంది... మీ ప్రారంభం మీ గమ్యాన్ని నిర్ణయించదు. మీ ధైర్యమే నిర్ణయిస్తుంది. భారత రాష్ట్రపతి ఒక చిన్న గిరిజన గ్రామం నుండి రాష్ట్రపతి భవన్కు ఎదగగలిగితే... మీ విద్య మీకు ఏమి సాధించడంలో సహాయపడుతుందో ఊహించండి. మేడమ్ జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు..

**తొలి బ్యాచ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది**

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవానికి హాజరవ్వడం నాకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ప్రతి స్నాతకోత్సవం ప్రత్యేకమైనదే... కానీ మొదటి స్నాతకోత్సవం ఎప్పటికీ చారిత్రాత్మకమైనది. ప్రతి సంవత్సరం డిగ్రీలు ప్రదానం చేస్తారు... కానీ చరిత్ర ఒక్కసారే లిఖించబడుతుంది. రాబోయే సంవత్సరాలలో ఈ విశ్వవిద్యాలయం నుండి వేలాది మంది విద్యార్థులు పట్టభద్రులవుతారు. కానీ కేవలం ఒకే ఒక్క బ్యాచ్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండిపోతుంది... అదే మొదటి బ్యాచ్. ఆ గౌరవం... ఆ వారసత్వం... మీకే చెందుతుంది. ప్రతి పట్టభద్రుడికి, ప్రతి స్వర్ణ పతక విజేతకు నా హృదయపూర్వక అభినందనలు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ కేవలం ఒక విద్యా ప్రాంగణం మాత్రమే కాదు, అదొక హామీ. నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి యువ మేధస్సుకు కలలు కనే, నేర్చుకునే, విజయం సాధించే అవకాశం దక్కాలన్న హామీ అది. నేడు... ఇక్కడ కూర్చున్న ప్రతి పట్టభద్రుడి రూపంలో ఆ హామీ కళ్ల ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు..

# కూకట్‌పల్లి వార్డులో CMC ఆధ్వర్యంలో
# “ఒక రోజు - ఒక వార్డు” కార్యక్రమం



కూకట్‌పల్లి, జులై1(వాయిస్ టుడే): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ఆధ్వర్యంలో కమిషనర్, కూకట్‌పల్లి జోన్ జోనల్ కమిషనర్, కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లతో కలిసి కూకట్‌పల్లి వార్డులో “ఒక రోజు -- ఒక వార్డు” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంతో ప్రారంభమైంది. సమావేశంలో వివిధ నివాస సంక్షేమ సంఘాల (ఆర్ డబ్ల్యూఏ) ప్రతినిధులు తమ ప్రాంతాల్లోని పౌర సమస్యలు, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, పారిశుధ్యం తదితర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని సమస్యలను విన్నారు. అనంతరం కమిషనర్, సంబంధిత అధికారులతో పాటు ఆర్ డబ్ల్యూఏ ప్రతినిధులతో కలిసి వార్డులోని నీరు నిలిచిపోయే ప్రాంతాలు, డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రదేశాలు మరియు ఇతర కీలక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనిచేయని వీధి దీపాలను వెంటనే పునరుద్ధరించాలని, భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లే సమస్యల పరిష్కారానికి హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ఎస్ బి తో సమన్వయం చేసుకోవాలని, పాఠశాలల సమీపంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని రహదారి భద్రతా చర్యలను అమలు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే నల్ల చెరువు అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్, ఓపెన్-ఎయిర్ జిమ్, యోగా కేంద్రం ఏర్పాటుకు హైడ్రా తో సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, అన్ని శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంతో పనిచేయాలని, తీసుకున్న చర్యలపై నిర్ణీత గడువులోగా జోనల్ కమిషనర్ ద్వారా చర్యల నివేదికలు (ఎటిఆర్ఎస్) సమర్పించాలని కమిషనర్ అన్ని విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు.




## నాగారంలో సర్ సమావేశం... పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): నాగారం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆంజనేయులు గౌడ్, తేల శ్రీధర్, కౌకుట్ల అనంతరెడ్డి, ఎండి పాషా, అక్బర్ బాషా, లింగం, నిమ్మల శ్రీనివాస్, రమేష్, కొట్టే దయాకర్, ఓం ప్రకాష్, సంపత్, విగ్నేష్, మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ చిన్నం రాజు సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నాగారంలో సర్ కార్యక్రమం

నాగారం, జూలై 2:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ 5 వెస్ట్ గాంధీనగర్ కాలనీ ఆధ్వర్యంలో వి ఆర్ ఆర్ అపార్ట్మెంట్ లో ఎస్ ఐ ఆర్ పైన బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, ఎక్స్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, వేధా ప్రకాష్, బి ఎల్ ఓ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ వివరాలు తెలుపాలని అదేవిధంగా వారి భూములు సొంత స్థలాలు ఎక్కడ ఉన్నా కూడా వారు ప్రస్తుతం ఎక్కడ నివాసం ఉంటున్నారో అక్కడే ఓటు హక్కు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## వివేకానంద నగర్ కాలనీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపు

కూకట్ పల్లి : జులై1(వాయిస్ టుడే): కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీ రిక్రియేషన్ క్లబ్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడిన వారు, శిబిరంలో అందిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు, ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న విధానాన్ని తెలుసుకున్నారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు, వైద్య బృందం సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## ఘనంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ : జూలై 01;(వాయిస్ టూ డే): బి ఆర్.ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజా జన్మదిన వేడుకలు అంబర్పేట నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణానికి తోడ్పడే విధంగా మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పద్మజ సూచించారు. ప్రముఖ న్యాయవాది ఫ్యామిలీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకురాలు పద్మజా ముదిరాజ్ జన్మదిన సందర్భంగా హరితసేన అంబర్పేట నియోజకవర్గం తరపున తన యొక్క జన్మదిన సందర్భంగా పురస్కరించుకొని బాగ్ అంబర్పేట్ డివిజన్లో మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణానికి తోడ్పడే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హరితసేన అంబర్పేట నియోజకవర్గం అధ్యక్షులు నిరంజన్ పూలే , డివిజన్ అధ్యక్షులు ఏ సురేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, బాలరాజ్ ,మిర్యాల రవీందర్ ,శ్రీహరి సంతోష్ మరియు సీనియర్ నాయకురాలు స్వర్ణలత స్వరూప స్వప్న అనిత,నిమ్మల యాదగిరి కాలనీవాసులు వెంకటేష్ గౌడ్,లావణ్య పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## గత తొమ్మిదేళ్లుగా సరళీకృతమైన పన్ను వసూళ్లు గణనీయమైన పురోగతి

### రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

జీఎస్టీ వల్ల నిష్పాక్షికమైన పన్నుల వసూలు జరుగుతుందన్నారు. జీఎస్టీ ప్రారంభమై 9 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లో ఆ శాఖ ఉత్సవాలు జరిపింది.సరళీకృత పన్నుల విధానం సాధికార భారత్ పేరుతో పన్ను చెల్లింపు దారులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణతో పాటు ముందస్తు పన్ను చెల్లింపు అంశాలపై సమాచారం అందించింది.ఈ కార్యక్రమానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నటుడు పద్మశ్రీ బ్రహ్మానందం హాజరయ్యారు. జీఎస్టీ వేడుకలను ప్రారంభించారు.

## ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### బిఆర్ఎస్ నాయకులు తీగుళ్ళ కిషోర్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే):ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్‌తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ పకడ్బందీగా ఎస్ఐఆర్ పత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఈ ఫారాలను పూర్తి వివరాలుతో నింపి తిరిగి బిఎల్ఎలకు అందజేయాలని కిషోర్ గౌడ్ సూచించారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైనా తప్పులు ఉంటే బిఎల్డి దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అఖిల బిఆర్ఎస్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## నకిలీ అగ్రిమెంట్‌తో రూ. 1.80కోట్ల మోసం..అరెస్ట్



నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): నకిలీ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ పత్రాలతో రూ. 1.80 కోట్ల రియల్ ఎస్టేట్ మోసానికి పాల్పడిన గుంజి చిరంజీవిని కీసర పోలీసులు అరెస్ట్ చేసారు. ఫిర్యాదు దారుడిని అక్రమంగా నిర్భంధించి, బెదిరించి రూ. 50 వేల వరకు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. నిందితుడి వద్ద నుంచి నకిలీ పత్రాలు, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఇంటి దగ్గర పార్క్ చేసిన బండిని దొంగిలించిన దుండగులు



నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): ఇంటి ముందు పార్క్ చేసిన స్కూటీని దుండగులు దొంగిలించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఉదయం 6 గంటలకు చుసేసరికి స్కూటి కనిపించకపోవడంతో బాధితుడు కీసర పోలీసులకు పిర్యాదు చేసాడు. బండి తాళాలు ఇంట్లోనే ఉండి బండి మాయం కావడంతో ఎవరో దొంగలు రాత్రి 12 - ఉదయం 6 మద్య లో ఎత్తు కెల్లారని గుర్తించిన బాధితుడు పోలీసులకు కంప్లేట్ ఇవ్వడం జరిగింది. కాగా దయచేసి ఎవరికి అయినా కనబడితే ఈ కింది సెల్ నెంబర్ కు లేదా పోలీసులకు తెలపాలని బాధితుడు కోరారు. తన పేరు బాల్ రెడ్డి అని, అహ్మద్ గూడ అని తెలిపారు. నా సెల నెంబర్: 9392534789 తెలిపారు.

## శిల్పా లేఅవుట్ ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా కొత్త యుటర్న్‌కు ప్రయత్నాలు

నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): శిల్పా లేఅవుట్ దగ్గర ట్రాఫిక్ నియంత్రణకు ప్రధాన రహదారిపై ఒక ప్రయోగాత్మక ‘యు-టర్న్’ ఏర్పాటును అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రాబోయే పది రోజుల పాటు ట్రాఫిక్ కదలికలను పర్యవేక్షించిన తర్వాత, ఈ యు-టర్న్ యొక్క తుది స్థానాన్ని నిర్ణయిస్తామని వారు తెలిపారు. స్థానికులు సుదీర్ఘమైన ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉండేందుకు, శిల్పా లేఅవుట్ ప్రధాన ప్రవేశ ద్వారం ఎదురుగా లేదా దానికి కొంచెం ముందుగా యు-టర్న్ ఏర్పాటు చేయాలని ‘టీమ్ జాక్’ కోరిన నేపథ్యంలో తాజా సమాచారం మేరకు, అధికారులు రాబోయే పది రోజుల్లో తమ నిర్ణయాన్ని ఖరారు చేస్తారని టీమ్ జాక్ సభ్యులు తెలిపారు.



## ఘనంగా డాక్టర్స్ డే... డా. ఎల్ సురేష్‌కి ఘన సన్మానం

నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): నాగారం, కీసర, మేడ్చల్ జిల్లాలోని సెయింట్ మేరీస్ బేతని కాన్వెంట్ విద్యాలయ హై స్కూల్, కాలేజీల ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులు డా ఎల్ సురేష్ ని ఘనంగా సన్మానించారు. ప్రాణాలను కాపాడుతూ, సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తున్న డా. సురేష్ సేవలను గుర్తించి విద్యాసంస్థ ప్రత్యేక సత్కారం చేయడం ఎంతో గొప్ప విషయం అని, వైద్య వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం, మానవతా దృక్పథం మరియు సేవా తపన యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా ఎల్ సురేష్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. “వైద్యో నారాయణో హరి” అనే మాటకు నిలువెత్తు నిదర్శనం డా ఎల్ సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్ధనీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## కీసర ఎస్సీ కాలనీలో సర్ కార్యక్రమం

నాగారం, జూలై 1:-(వాయిస్ టుడే): కీసర రాజ కాలనిలోని బూత్ నంబర్ 190బోగస్ ఓట్లను తొలగించేందుకు చేపట్టిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి అని కోరుతూ ఇంటింటికీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో (బిఎల్ఓ),పిఎసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ కీసర మండల మాజీ అధ్యక్షులు మోర రవికాంత్, శ్రీ సీతారామచంద్ర స్వామి మాజీ ఆలయ చైర్మన్ నాయకపు వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనబోయిన జంగయ్య , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీధర్ రెడ్డి, మాజీ కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్, బోడుసు రమేష్ యాదవ్, మాజీ కీసర మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొరుగు రవీందర్, బిఆర్ఎస్ కీసర మండల యువత అధ్యక్షులు తటాకం బానుశర్మ, 11 వార్డు సభ్యులు శీలం లలిత మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చినింగని బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్, ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రఘువెందర్ గౌడ్, యువత అధ్యక్షులు మెట్టు పరమేష్ యాదవ్ రెడ్డి, బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
గురువారం 2 జూలై 2026



## 50వ డివిజన్‌లో నూతన చౌక ధరల షాపు ప్రారంభం

**పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తుంది కేంద్రంలోని మోది ప్రభుత్వమే**

**కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరిధిలో స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో నూతన చౌక ధరల దుకాణాన్ని కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా "పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కరోనాకాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యాన్ని అందిస్తుందని మోడీ ప్రభుత్వమేనని, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 80 కోట్ల ప్రజానీకానికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున అందిస్తూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కోట్లాది ప్రజల ఆహార భద్రత కోసం చారిత్రక సాహసోపేత నిర్ణయాలతో ముందు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత బియ్యం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా చూడటమే కాకుండా, ఈ చౌక ధరల దుకాణం ద్వారా నిత్యావసర సరుకులు సామాన్యులకు సులభంగా అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సరుకుల పంపిణీలో గానీ, ప్రభుత్వ సేవల విషయంలో గానీ మీకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, నేరుగా తనను సంప్రదించాలని, సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బోయినపల్లి ప్రవీణ్ రావు స్పష్టం చేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సు

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): రాంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్రజల బాధ్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంపక్స్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, చాక్లెట్లను పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలను నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులకు బట్ట బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే సంకల్పంతో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అదేవిధంగా, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులకు చీరలను అందజేసి, వారి పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాడం శివకాంత్, సెక్రటరీ బట్టు వినోద్, ట్రెజరర్ మెతుకు కృష్ణ చైతన్య, లయన్ లంబు సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు వంగల రవి గోపాల్, అప్పాల శ్రీనివాస్, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అశోక్ నగర్‌లో వీధి కుక్కల స్వైర విహారం భయం గుప్పిట్లో స్థానికులు

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 54వ డివిజన్, అశోక్ నగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రస్థాయికి చేరుకుంది. కుక్కల స్వైర విహారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయాందోళనలకు గురవుతున్నారు. ప్రధానంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోడ్డుపై నడిచే మహిళలు స్థానికులు కుక్కల దాడి భయంతో బయటకు రావడానికి జంకుతున్నారు. కుక్కలు గుంపులుగా వచ్చి ద్విచక్ర వాహనాలను వెంబడిస్తుండటంతో, చాలామంది కింద పడి గాయాల పాలవుతున్నారు. స్థానికంగా మాంసం విక్రయాలు జరగడం ఆ వ్యర్థాలను అక్కడే పడవేయడం వల్ల కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. వ్యర్థాలు తిని కొన్ని కుక్కలు దుర్వాసన కలిగి చర్మ ఊడి పోయి వాడల్లో తిరుగుతున్నాయి. డివిజన్లో సమస్య తీవ్రతరం కావడంతో 54వ డివిజన్ కార్పొరేటర్ గొట్టిముక్కుల ఉమారాణి వెంకట రమణ స్పందించారు. ఈ మేరకు ఆమె కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. డివిజన్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అధికారులు తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడదను నివారించాలని కార్పొరేటర్ గోట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

**వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాళికలు.**

**జిల్లాలో ఎరువులకు కొరత లేదు.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్.

రాజన్న సిరిసిల్ల, జూలై -01(వాయిస్ టుడే): దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిద్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా మని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## డిసిసి డాక్టర్ సెల్ వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ వైద్య వర్గాలకు అండగా ఉంటుందని డిసిసి డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మెడికల్ మరియు హెల్త్ వింగ్, డాక్టర్ సెల్ పక్షాన వైద్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య వృత్తి ద్వారా సమాజానికి డాక్టర్లు చేస్తున్న నిస్వార్థ సేవకు వందనం తెలియజేస్తూఆరోగ్య తెలంగాణకు వైద్యులే వెన్నెముక. పిఎచ్సి నుండి కార్పొరేట్ హాస్పిటల్ వరకు వారి అంకితభావం వల్లే మన రాష్ట్రం బలంగా ఉంది అని డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రాంతంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మెడికల్ & హెల్త్ వింగ్, కరీంనగర్ చాప్టర్ సిద్ధంగా ఉందని, మౌలిక సదుపాయాలు, రక్షణ, సర్వీస్ కండిషన్లకు సంబంధించిన అంశాలపై వైద్య వర్గాలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా డిసిసి డాక్టర్ సెల్ పనిచేస్తుందని వెల్లడించారు. డాక్టర్స్ డే సందర్భంగా అటు వైద్యరంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు రాజకీయ రంగంలో రాణిస్తున్న మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వైద్య వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జిల్లాలో డిసిసి డాక్టర్ సెల్ ప్రతి విషయంలో వైద్యులకు అండగా నిలుస్తుందని, ముఖ్యంగా, రోగుల ఆరోగ్య సమస్యలపై సహాయం చేయడానికి, మార్గనిర్దేశం చేయడానికి మరియు వారికి సకాలంలో, అందుబాటు ధరలో వైద్యం అందేలా చూడటానికి మా డాక్టర్ సెల్ కృషి చేస్తుంది అని అన్నారు. ఆరోగ్య తెలంగాణను కాంగ్రెస్ పార్టీ నమ్ముతుందని, కరీంనగర్ జిల్లాలో ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయడానికి డాక్టర్ సెల్ క్షేత్రస్థాయిలో పని చేస్తుందని ఆయన తెలిపారు. తమ గొప్ప సేవను కొనసాగించాలని వైద్యులందరికీ డిసిసి డాక్టర్ సెల్ ద్వారా విజ్ఞప్తి చేస్తూ వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడటంలో పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

## రైతు కష్టంతో పండించిన ధాన్యం.. చెల్లింపుల్లో సర్కారు నిర్లక్ష్యం - నిప్పులు చెరిగిన అన్నదాతలు

**- ధాన్యం డబ్బులు చెల్లించలేక సర్కారు విఫలం -**

**మల్కపేటలో రైతుల ఆందోళన**



కోనరావుపేట (వాయిస్ టుడే), జూలై 1: తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కక, ప్రభుత్వం నుంచి అందాల్సిన ధాన్యం బకాయిల కోసం రైతులు రోడ్డెక్కారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో బుధవారం రైతులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గత రెండు నెలల క్రితమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ వరి ధాన్యాన్ని విక్రయించారు. అయితే, ఆ ధాన్యానికి సంబంధించిన డబ్బులు ఇప్పటికీ తమ బ్యాంక్ ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా అధికారుల నుంచి సరైన స్పందన లేదని వారు మండిపడ్డారు. "వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులు తెచ్చాం. ధాన్యం అమ్మిన డబ్బులతో ఆ అప్పులు తీర్చుకుందామనుకుంటే, సకాలంలో నగదు జమ కాక వడ్డీలు పెరిగిపోతున్నాయి. మా పరిస్థితిని ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని రైతులు ప్రశ్నించారు. రైతుల ఆందోళనతో ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న కోనరావుపేట పోలీసులు, రెవెన్యూ అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. రైతుల సమస్యను సానుభూతితో విన్న అధికారులు, వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పెండింగ్ బకాయిలు త్వరితగతిన విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారుల హామీ మేరకు రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ ఘటనతో మల్కపేటలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# గొడవలను ప్రోత్సహించే వారిపై కేసులు నమోదు చేయాలి

**రెండు కులాల గొడవను పార్టీలకు అంటించవద్దు**

**తెలంగాణ యువజన సంఘాల సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ**



తిమ్మాపూర్, జూలై 01(వాయిస్ టుడే): సంఘాల పేరు చెప్పి గ్రామాల్లో గొడవలు రెచ్చగొట్టే నాయకులపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మీడియా సమావేశంలో కోరారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు కులాల మధ్య ఇటీవల జరిగిన చిన్న గొడవ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వరకు వెళ్ళిందని అన్నారు. ఈ క్రమంలో వాస్తవంగా జరిగిన గొడవలో సంబంధం ఉన్నవారిపై, గొడవలో పాల్గొన్న వారిపై చట్ట ప్రకారం పూర్తి స్థాయిలో విచారణ జరిపి భాద్యులపై కేసులు నమోదు చేయుటకు సమర్థమైన కరీంనగర్ జిల్లా పోలీస్ యంత్రాంగం ఉన్నదని తెలిపారు. కాగా గొడవకు సంబందించిన పూర్తి విషయాలు తెలవని బయటి వ్యక్తులైన తెలంగాణా శ్యామ్ అలియాస్ పగిడిపల్లి శ్యామ్, కేవిపిఎస్ సంఘం నాయకులుగా చలామణి అవుతూ దందాలు చేసే తిప్పారపు సురేష్, మార్వాడి సుదర్శన్, సోషల్ మీడియా వేదికగా నిరంతరం హిందువులపై విషం చిమ్మే రెంజర్ల రాజేష్ అనే కొత్తపల్లి గొడవను రాష్ట్రంలోని రెండు కులాల మధ్య చిచ్చురేపాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. అలాగే పార్టీలకు సంబంధం లేకున్నా కూడా గ్రామంలోకి వచ్చి పత్రికా సమావేశాలునిర్వహించి గ్రామాల్లో ఉన్నటువంటి సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు సంబంధం లేకున్నా కూడా అసభ్య పదజాలంతో దూషించిన తెలంగాణ శ్యామ్, రేంజర్ల రాజేష్ లపై అలాగే పార్టీలకు, హిందూ సంస్థ లకు సంబంధం లేకున్నా కూడా ఆదారం లేకుండా ఆరోపణలు చేస్తున్న కేవీపిఎస్ సంఘం పేరుతో మీడియా సమావేశాలు నిర్వహించిన తిప్పారపు సురేష్, మార్వాడి సుదర్శన్ లపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సబ్బండ వర్ణాలతో కలిసి మెలిసి ఉండే వారి మధ్య చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు సహనంతో పరిష్కారం చేసుకోవాలని లేదంటే చట్టం ముందుకు వెళ్లాలని సూచించారు. గొడవకు, గ్రామానికి సంబంధం లేని బయటి వ్యక్తులు వచ్చి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు సంవయవనం పాటించాలని కోరారు. రెండు కులాల మధ్య జరిగిన గొడవను రాజకీయ పార్టీలకు అంటించి చలి మంటలు కాచుకునే వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకుండా గ్రామస్తులు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం అరుణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు పిట్ట మహేష్, జాడీ రాజు, కొంకటి గణేష్, మద్దూర్ మహేందర్, బోయిన్ అభిషేక్ వర్మ ఉన్నారు

# మేడిగడ్డ నీటిని తరలించకపోవడం దుర్మార్గం: హరీశ్‌రావు

## కేసులకు భయపడేది లేదు గంగుల కమలాకర్

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): బారసా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.జిల్లా కేంద్రంలోని కొండా సత్యలక్ష్మి వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషించింది .కేసీఆర్ ఎంపీ పదవికి రెండుసార్లు రాజీనామా చేసి గెలుపొందిన గడ్డ ఇది.అటువంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా,రేవంత్ ప్రభుత్వం బురద రాజకీయాల కోసం నీటిని నిలిపివేసిందన్నారు.కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇచ్చారు.ఇప్పుడు ఆ నీటి కష్టాలను చూస్తున్నాం అన్నారు. రైతులకు ఏమీ చేయని మీరు, కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం సరికాదు అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూకార్యకర్తలకు భరోసా కల్పించారు. నన్ను నాలుగుసార్లు గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను వారికీ కృతజ్ఞతలు తెలియచేశారు.కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. పట్టపగలు నా క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై



క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మాపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు.కేసులకు ఎవరూ భయపడకండి.మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్ను పోటుతో ఈ అక్రమ కేసులను ఎత్తివేస్తాం అని స్పష్టం చేశారు.బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై హరీశ్‌రావు కీలక సూచనలు చేశారు.ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ ప్రక్రియలో బిఎల్ఏలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని,ఓట్లు గల్లంతు కాకుండా క్షేత్రస్థాయిలో నిఘా వేయాలని ఆదేశించారు.పశ్చిమ బెంగాల్ ఉదంతాలను ఉదహరిస్తూ, నిర్లక్ష్యం వహిస్తే మన ఓటు హక్కునే కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్,రసమయి బాలకిషన్,మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు,ఎర్రోళ్ల శ్రీనివాస్,తుల ఉమ,పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్,సర్దార్ రవీందర్ సింగ్,చల్ల హరిశంకర్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నగదు బహుమతిని అందించిన పరిమి సింధూర

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ గారి ఆశీస్సులతో,నిడమానూరు గ్రామ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు పరిమి రమేష్ కుమారుడు పరిమి వంశీ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గ్రామంలోని జిల్లా పరిషత్ నిడమానూరు ఉన్నత పాఠశాలలో 10 తరగతి లో ఇటీవల పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్షిప్ డిస్ట్రిబ్యూషన్ చేసిన పరిమి సింధూర గారు స్కూల్ ఫస్ట్ కేదారేశ్వరి కి 20000, సెకండ్ సాయిదుర్గ కి 15000, మూడవ స్థానంలో వెంకట సాయి కి 10000, నగదు బహుమతిని అందజేశారు పరిమి సింధూర మాట్లాడుతూ గత కాలం నుండి గ్రామ అభివృద్ధి కోసం మా కుటుంబం ఎప్పుడు కూడా ముందుంటుంది అలాగే మా మావయ్య మాజీ సర్పంచ్ పరిమి రమేష్ ఆశయం విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు చేసుకోవాలని ఆకాంక్షతో ప్రతి సంవత్సరము కూడా పదవ తరగతి ఉత్తర్వులు అయినా విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్నాం ఇప్పుడు చదువుకునే విద్యార్థులు మీరు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులతో మాట్లాడారు అలాగే వల్లభనేని వంశీ మోహన్ గారు చదువుకునే విద్యార్థుల కోసం ఎల్లప్పుడూ కూడా కృషి చేస్తారని కూడా విద్యార్థులకు తల్లితండ్రులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారులి

## సీతారామపురం పంచాయతీలో ఘనంగా గ్రామ సభ

### పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి ఎంపీడీవో

కృష్ణా జిల్లా- గన్నవరం (వాయిస్ టుడే): కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గ పరిధిలోని సీతారామపురం పంచాయతీలో బుధవారం గ్రామ సభను అత్యంత వైభవంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సిహెచ్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఫీణూ) ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామ సభలో మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి గ్రామ సభలే కీలకమని పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పంచాయతీ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



నర్సాపూర్ (వాయిస్ టుడే) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను బిజెపి ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాడు సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలంలోని వివిధ గ్రామపంచాయతీల దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సిఐటి నాయకులు తెలిపారు ఈ సందర్భంగా హత్నూర సిఐటి నాయకులు శేఖర్ మాట్లాడుతూ హత్నూర మండలంలోని సిరిపురం. తెల్ల రాళ్ల తండా. గోవిందరాజు పల్లి. లింగాపూర్. చీక మద్దూర్. కొన్యాల. మాదారం. పన్యాల్. నవపేట్.హత్నూర. దేవులపల్లి. కాసాల. దౌల్తాబాద్. తదితర గ్రామాలలో మోడీ ప్రభుత్వం జీ రాంజీ పేరుతో ఉపాధి హామీ పేరును మార్చి నూతనంగా తీసుకురావడం జరిగిందని దీనిని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు 40% శాతం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం 60% నిధుల కేటాయించడాన్ని బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా ముఖ్యమంత్రులు కూడా వ్యతిరేకిస్తున్నారు మన రాష్ట్రంలో ఈ చట్టం అమలు అయితే సుమారు 12 నుంచి 15 వేల కోట్లు నిధులు అవసరం ఉపాధి హామీకే పెట్టాల్సి ఉంటుందని దాని వల్ల మిగతా సంక్షేమ కార్యక్రమాలు ఆటంకం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం దేశంలోని ఆర్థిక మాధ్యం సంక్షోభంలో ఉన్న పరిస్థితులు బాబు లేనందున ఇలాంటి సమయంలో గ్రామీణ వ్యవసాయ కూలీలకు నూతనంగా చట్టాలు చేస్తూ సవరణలు చేసి ఇబ్బందులకు గురిచేస్తుంది వారు తెలిపారు క్యాప్సురింగ్ వల్ల ఉపాధి హామీ కూలీలు ఇప్పటికే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల ద్వారా వెళ్లి తెలుసుకోవడం జరిగిందని అన్నారు కొత్త విద్యుత్ సవర్ణ బిల్లు తీసుకురావడం వల్ల స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రమాదం ఉందని ఇప్పటికే యూపీ లాంటి రాష్ట్రాల్లో ఆ మీటర్లను జనం పగలగొడుతున్నారని గుర్తు చేశారు కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లను తీసుకు రావడానికి కూడా ఆయన తీవ్రంగా ఖండించారువిత్తన సవరణ బిల్లు ఈ నాలుగు చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు షబ్బీర్ వీరేశం నర్సింలు మంగ ప్రశాంతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ ను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలి

## ఒక్క ఓటు కూడా మిస్ కావద్దనేది మంత్రి వాకిటి శ్రీహరి సూచన

## ఈనెల 24వరకే ఫారాలు అందజేసేందుకు చివరి అవకాశం

మక్తల్ జులై 1 వాయిస్ టుడే ప్రతినిధి: సర్.. ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకోవాలనేది మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి తోపాటు సీఎం రేవంత్ రెడ్డి గారి సూచన అని, ఒక్క ఓటు కూడా మిస్ కావద్దనేది మంత్రి గారి ఆదేశాలని, ఈ దిశగా ప్రతి ఒక్కరూ ఆయా వార్డులలో నాయకులు, బీఎల్ ఏలు చొరవ తీసుకోవాలని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్కారి రవికుమార్ తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు...సర్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు తోపాటు సీనియర్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్,



వార్డు కౌన్సిలర్ లు రహీం పటేల్ మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, స్థానిక నాయకులు నీలప్ప, నీల గౌడ్ ,మంజూరు ఇలాహి, బూత్ ల వారీగా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి చేరుకుని, ఫారాలు అందజేయడం తో పాటు.. ఫారాలను నింపి, పూర్తి చేసి అధికారులకు అందజేసే ప్రక్రియ ను స్వచ్ఛందంగా చొరవ తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలనేది మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆదేశమని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తేలిగ్గా తీసుకోవద్దని, సర్ ప్రక్రియ పై సీరియస్ గా దృష్టి సారించాలని మంత్రి వాకిటి శ్రీహరి గారు ఆదేశించారని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయనే విషయం గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయా వార్డులలో ఫారాలు పూర్తి చేయడంపై అవగాహన కల్పించాలని, దగ్గరుండి చూసుకోవాలని అన్నారు. ఈనెల 24వ తేదీలోగా అందరూ ఫారాలు అందించాలని, 24వ తేదీ చివరి అవకాశం అని, ఆలోపు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కావలి ఆంజనేయులు ,మహమ్మద్ అఫ్రోజ్ , వాకిటి భాస్కర్ , సురేష్ , బాల్ రాజ్ , మొగులప్ప, శేఖర్ , బురాన్ తదితరులు పాల్గొన్నారు.



## సొంతింటి కలల సాకారం సర్కార్ లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్, జూలై 01 (వాయిస్ టుడే): నిరుపేద సొంతింటి కలలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలో అల్గునూరులో తాళ్లపల్లి లాస్య--రమేశ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలపడంతోపాటు కొత్తింట్లో వారు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పక్కా ఇల్లు కోసం ఎదురుచూస్తున్న పేదల ఆశలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు.నిజమైన అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల మంజూరు చేపడుతున్నామని, పేదలు గౌరవప్రదమైన జీవితం గడపాలంటే సొంత ఇల్లు అత్యంత అవసరమని పేర్కొన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు.రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి,గోపు మల్లారెడ్డి, కంది పెద్ద అశోక్ రెడ్డి,కంది చిన్న అశోక్ రెడ్డి పాల్గొన్నారు.




## వైద్యులు, సీఏలు, పోస్టల్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

### డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్, జూలై 01(వాయిస్ టుడే): నగరంలోని భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భగత్‌నగర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే,చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ)డే మరియు పోస్టల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై ఆయా రంగాల నిపుణులను ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ భూమిపై కంటికి కనిపించే దేవుళ్లు డాక్టర్లు అని,ప్రాణదాతలుగా వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు.కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎంతగా పెరిగినా,సామాజిక మాధ్యమాలు విస్తరించినా పోస్టల్ డిపార్ట్‌మెంట్ అందించే సేవలకు ప్రజల్లో ఇప్పటికీ ఒక ప్రత్యేకమైన గుర్తింపు,నమ్మకం ఉన్నాయన్నారు.దేశ ఆర్థిక ప్రగతికి,పన్నుల విధానాన్ని సక్రమంగా అమలు చేయడంలో చార్టెడ్ అకౌంటెంట్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.నూతన నిబంధనలు,టెక్నాలజీకి అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు.నిరంతరం సమాజ శ్రేయస్సు కోసం శ్రమించే ఈ మూడు రంగాల వారిని గుర్తించి సన్మానించడం వారిపై ఉన్న గౌరవంతో పాటు భవిష్యత్తులో వారు మరింత బాధ్యతగా పనిచేసేలా ప్రోత్సహిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా భగత్ నగర్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తోట భూమేశ్వర్,కార్యదర్శి వాసర్ల రామచంద్రం,కోశాధికారి వెంకటేశ్వర రావులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.రిటైర్మెంట్ అనంతరం సామాజిక సేవే లక్ష్యంగా బాధ్యతలు తీసుకున్న వీరు తమకున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్లబ్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.కరీంనగర్‌లోని లయన్స్ క్లబ్‌లలో భగత్‌నగర్ క్లబ్‌ను అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్,సురేష్ నారాయణ్,గాంధీ, సేనారెడ్డి,అంజయ్య,బచ్చు కుమార్, సామ్రాట్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు,భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 01( వాయిస్ టుడే): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 33 వార్డులో నాగుల లక్ష్మీ, నాగుల మనోహర్ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కుంటుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి.. హౌసింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కూలీలను, ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ ను అందుబాటులో పెట్టుకొని పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. హౌసింగ్ అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన జిల్లా కలెక్టర్

**గణితం బోధిస్తూ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**విద్యార్థుల్లో పఠన సామర్థ్యం,గణిత నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలవాలని,విద్యార్థుల్లో పఠన సామర్థ్యం,గణిత నైపుణ్యాలు,ఆలోచనా శక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు బోధన సాగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి ఐదో తరగతి విద్యార్థులకు గణిత పాఠ్యాంశాన్ని బోధించారు. ఒక చేత్తో గణిత పాఠ్యపుస్తకాన్ని కలెక్టర్ పట్టుకొని మరో చేతితో చాక్ పీస్ చేత పట్టి బ్లాక్‌బోర్డుపై స్వయంగా లెక్కలు రాసి విద్యార్థులతో గణితం లెక్కను సాధింపజేయడంతో పాటు వారి అవగాహన,ప్రతిభ,నేర్చుకునే సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాల సందర్శనకు వచ్చి తరగతి గదులు పరిశీలిస్తూ వచ్చిన కలెక్టర్ ఐదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా బోధించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. కలెక్టర్ ఉపాధ్యాయురాలుగా మారి పాఠశాల విద్యార్థులకు విద్యా బోధన సాగించడం పాఠశాల ఉపాధ్యాయులకు సైతం స్ఫూర్తినిచ్చింది. విద్యార్థులకు గణిత పాఠ్యాంశాన్ని బోధిస్తూ ఎంతవరకు అర్థం చేసుకున్నారనే వివరాలను అడుగుతూ కలెక్టర్ ముందుకుసాగారు. స్వయంగా జిల్లా కలెక్టర్ గణిత పాఠ్యాంశాన్ని సులువుగా అర్థమయ్యేట్టు బోధించడంతో పాఠశాల విద్యార్థులు సంబరపడ్డారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందంతో మాట్లాడిన కలెక్టర్ విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,ప్రతి విద్యార్థి విద్యా ప్రగతి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించడం ద్వారా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థుల సంఖ్యను పెంచుకోవచ్చునని అన్నారు.

ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని..శిక్షణ పొందిన ఉపాధ్యాయులు మెరుగైన మౌలిక సదుపాయాలు,ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజన పథకం వంటి సౌకర్యాలను సమర్థవంతంగా వినియోగించి ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదవడం,రాయడం,గణితం లెక్కలు చేయడంలో నైపుణ్యం సాధించేలా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని,విద్యార్థుల అభ్యాస ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పాఠశాలలోని తరగతి గదులు,మౌలిక సదుపాయాలు,మధ్యాహ్న భోజనశాలను పరిశీలించిన కలెక్టర్,విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి వారి తల్లులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులు,బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు,బాలామృతం పంపిణీని పరిశీలించి లబ్ధిదారులకు అందజేశారు. ప్రీ-స్కూల్ విద్యా బోధనను పరిశీలించి చిన్నారుల్లో ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..**

వనమహోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్,గ్రామపంచాయతీ కార్యాలయంలోని నర్సరీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,చింతకుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ సమర్ధ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంభూపాల్,జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్,జిల్లా శిశు సంక్షేమ అధికారి విశ్వజ,తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## మెటుపల్లి బస్టాండ్‌లో మైనర్ దొంగను పట్టుకున్నా ఆర్టీసీ సిబ్బంది

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.జూలై 1: జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని బస్టాండులో ఓ ప్రయాణకుడు బస్సు ఎక్కే సమయంలో తన విలువైన మొబైల్ ఫోన్ దొంగతనం చేసి పారిపోతున్న మైనర్ బాలుడినీ బస్టాండ్ సిబ్బంది అయినా "హనీఫ్" చాకచక్యంగా వ్యవహరించి పట్టుకొని పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీస్ సిబ్బంది ఆ బాలుడిని అదుపులో తీసుకొని విచారణ జరుపుతున్నారు. బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే అక్కడి సిబ్బందికి ఉన్న పోలీస్,డిపో వారికి గాని సమాచారం ఇవ్వాలని ప్రజలు దొంగతనాల పట్ల జాగ్రత్త వ్యవహరించాలని సూచించారు. బస్టాండ్‌లో ప్రజలు బతికేటప్పుడు దిగేటప్పుడు గానీ ముందు వెనుక చూసుకుంటూ ముందుకు వెళ్ళే కాడ గాని జాగ్రత్తగా ఉండాలని డిపో మేనేజర్,పోలీస్ సిబ్బంది ప్రజలకు సూచించారు. పట్టుబడ్డ యువకుడు వివరాలు ఇంకా పూర్తి తెలియాల్సి ఉంది.



## లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

హుజూర్ నగర్: జులై, 01 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండలం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్‌కు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ, "వైద్యో నారాయణో హరిః" అనే సూక్తికి అనుగుణంగా రోగులను నయం చేసి ప్రాణాలను కాపాడే వైద్యుడు భగవంతుని స్వరూపంతో సమానమని అన్నారు. వైద్య వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదని, మానవ సేవకు అంకితమైన గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, వారి ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు పగలు--రాత్రి అనే తేడా లేకుండా అంకితభావంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవలందిస్తున్న వైద్యులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ పద్మ, నర్సింగ్ ఆఫీసర్లు మరియమ్మ, శివకుమార్, ఫార్మసీ ఆఫీసర్ సంతోషి,ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ కాలనీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్: జులై 01( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ ఆర్డిఓ, శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, హౌసింగ్ పీడీ సిద్ధార్థ,హార్టికల్చర్ పిడి నాగయ్య,మిషన్ భగీరథ ఈ ఈ అరుణాకర్ రెడ్డి, తహసీల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీజుల సత్యనారాయణను సత్కరించిన టి.జి.ఎస్ రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 01: జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ముషీరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ జీజుల సత్యనారాయణ గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర బుధవారం శాలువాతో ఘనంగా సత్కరించి ఆయన కు జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచూ నిరుపేద గంగపుత్రులకు వయోవృద్దుల కొరకు ప్రత్యేకంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తూ గంగపుత్రుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని డాక్టర్ జీజుల సత్యనారాయణ గంగపుత్రను ఆయన కోరడమైనది



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు మరియు గ్లాసుల పంపిణీ

హుజూర్ నగర్: జులై,01 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండలంలోని అంజలిపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ విద్యార్థులకు ప్లేట్లు మరియు గ్లాసులు ఆ గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాస్ రావు, రమాదేవి దంపతులు దాతగా ముందుండి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూర్ నగర్ ఎంపీడీవో ,సుమంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలను పున: ప్రారంభించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు చందుని , గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాసరావు ని, గ్రామ పెద్దలను ప్రశంసించారు . ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవటం గ్రామ ప్రజల బాధ్యత అని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతో మంచి ఉన్నత స్థానాలకు వెళ్లారని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా ఎక్కువ మంది విద్యార్థులని చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాసరావు విద్యార్థులకు చల్లని మంచినీటి వసతిని కూడా క్యాన్ ల రూపంలో ప్రతిరోజు అందజేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లిపురం శ్రీను,గ్రామ కార్యదర్శి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వార్డు మెంబర్లు సునీత, గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.



## చదువుతోనే బంగారు భవిష్యత్తు..

### కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి

కాజీపేట, (వాయిస్ టుడే) : కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని కాజీపేట ఏసిపి పింగళి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. 100 హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దర్గా కాజిపేట్ లోని ప్రభుత్వ పాఠశాల లో చదివి పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థులకు బుధవారం నగదు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు రాదని..ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడానికి తామెప్పుడూ ముందుంటామని అన్నారు. ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించి ఆవిష్కరణలు చేయాలని సూచించారు. దర్గా కాజీపేట జాగీర్ ప్రభుత్వ పాఠశాల నుంచి వచ్చే విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో టాపర్లుగా నిలిచిన వారిని కాజీపేట పురవీధుల్లో పోలీసు లాంఛనాలతో ఊరేగింపు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 2026 వ సంవత్సరం 10వ తరగతిలో టాపర్లుగా నిలిచిన బి.కావేరి,ఎం.డి ఖలీముల్లా,బి.అభిషేక్,ఈ.ప్రణవి లకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట సిఐ శ్యాంసుందర్,100 హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు సిరిమల రాధాకృష్ణ,ఆడపు రాజన్ బాబు కందగట్ల సత్యనారాయణ,రవి ప్రసాద్,రామచంద్రం,బోయ చందు, ఉపాధ్యాయులు సతీష్ పాల్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన సీపీని కలిసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శ్వేతను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి,ప్రజా సంక్షేమం,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

**కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక లోకానికి చేసిందేమి లేదు**

**మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం వడ్డేపల్లిలోని తన నివాసంలో ఎల్లాపూర్‌కు చెందిన ఎల్‌పీసీ ఫ్యాక్టరీ యాజమాన్యం,కార్మికులతో ఆయన సమావేశమై చర్చలు జరిపారు. ఇటీవల ఫ్యాక్టరీ నుంచి తొలగించబడిన ఐదుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యంతో చర్చించి వారిని పునర్నియమించేందుకు అంగీకారం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రైతులు,ఉద్యోగులు,కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

యాజమాన్యాలు కార్మికులను ఏకపక్షంగా తొలగిస్తున్నాయని,నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు,పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక లోకానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన కార్మికుల కనీస వేతనాలను పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ ప్రతినిధి వీపీ,లేబర్ డిపార్ట్‌మెంట్ మాజీ డీసీఎల్ రమేష్,ఎల్‌పీసీసీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కాల్వ సుదర్శన్,భాషబోయిన తిరుపతి,రమాచారి,సదానందం తదితరులు పాల్గొన్నారు.



## వైద్యుల సేవలను సమాజం గుర్తించాలి

తొర్రూరు, జులై 1 వాయిస్ టుడే : వైద్యుల సేవలను సమాజం గుర్తించాలని, వారికి సముచిత గౌరవం కల్పించాలని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిటెండెంట్ తోటి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడే వైద్యుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రతి సంవత్సరం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. వైద్యుడు ప్రత్యక్ష దైవంతో సమానమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వారు ఎంచుకున్న వృత్తిలో విధులు నిర్వర్తించేందుకు నిర్దిష్టమైన సమయం ఉంటుందని, వైద్యులకు మాత్రం అలాంటి వెసులుబాటు ఉండదన్నారు. అవసరాన్ని బట్టి 24 గంటలూ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని చెప్పారు. వైద్య వృత్తికే జీవితాన్ని అంకితం చేసి సేవలందిస్తున్న వైద్యులను ప్రత్యక్ష దైవాలుగా భావించి సత్కరించుకోవడం అదృష్టంగా భావించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులు నిత్యం ఎంతో మంది నిరుపేదలకు వైద్యసహాయం అందిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తున్నారన్నారు. కరోనా కష్ట కాలంలో వైద్యులు వారి ప్రాణాలతో పాటు కుటుంబ సభ్యుల ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సేవలు అందించడం వల్లనే వేలాది మంది ప్రాణాలు కాపాడుకోగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రోగుల పట్ల మరింత సేవా దృక్పథంతో, అంకితభావంతో పనిచేసి వైద్య వృత్తికి వన్నె తీసుకురావాలని ఆయన తోటి వైద్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అలువాల విజయ్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ మానస, డాక్టర్ ప్రియాంక , సేవా తరుణి ప్రతినిధులు డాక్టర్ శారద, రేణుక రెడ్డి, నిత్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**